# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ గురువారం 18 జూలై 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:01 సంచిక: 359

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## దుబాయ్ యువరాణి షేఖా మహ్రా బిన్త్ సంచలన ప్రకటన

# పార్టీ మారిన వారిని మాజీలు చేసే వరకు నిద్రపోము



**అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళ్లి కొట్లాడుతాం**

**రాజశేఖర్ రెడ్డి కూడా టిఆర్ఎస్ ఖాళీ అన్నాడు**

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

**సంగారెడ్డి:** పార్టీ మారిన ఎమ్మెల్యేలను మాజీలు చేసే వరకు నిద్రపోమని బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టుకు వెళతామన్నారు . వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా మా ఎమ్మెల్యేలను గుంజుకున్నడు.. పార్టీ పని అయిపోయింది అన్నరు..అన్నవాళ్లే కాలగర్భంలో కలిసిపోయారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బీఆర్ ఎస్ పార్టీలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఏం తక్కువ చేసినం.. ఎందుకు కాంగ్రెస్ లోకి పోయిండు అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉంటే కష్టాలు వస్తాయని.. భయపడి పార్టీ మారాడు అని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గానికి ఏది అడిగితే అది మంజూరు చేశామన్నారు. నిధుల వరద పారించామన్నారు. మహిపాల్ రెడ్డి పార్టీ మారినా బీఆర్ ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. నియోజకవర్గానికి నేను అండగా ఉంటానన్నారు హరీష్ రావు. ఎమ్మెల్యే పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి అన్నారు... ఇప్పుడు మాత్రం ఆయనే ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యేలకు కండువాలు కప్పుతున్నారని విమర్శించారు. రుణమాఫీ పై జీవోను వెంటనే మార్చాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మాటల్లోనే పాస్ బుక్ ప్రకారం అని అంటున్నారు. కానీ జీవోల్లో మాత్రం తెల్ల రేషన్ కార్డు నిబంధన అంటున్నారు. రుణమాఫీలో పీఎం కిసాన్, రేషన్ కార్డు నిబంధనతో ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ అందరికి రుణమాఫీ చేశారని .. ఇప్పుడు కూడా మునపటి పద్ధతిలోనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల్లో ఒక్కటి అమలు చేయలేదని హరీష్ రావు ఆరోపించారు. ఏడు నెలలుగా కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత బస్సు తప్పా అన్ని తుస్సే అని అన్నారు. హామీలపై త్వరలోనే ప్రజలు ప్రభుత్వంపై తిరగబడతారని అన్నారు.

**రైతురుణమాఫీపై 20 ఏళ్లు చెప్పకోవాలి రైతుల ఆత్మహత్య నివారణకే హామీల అమలు రాహుల్ హామీ ఇస్తే..అమలు అవుతుందన్నదే లక్ష్యం మోడీ లాగా హామీలను విస్మరించే ప్రసక్తి లేదు దేశమంతా చర్చించుకునేలా రుణమాఫీపై సంబరాలు వీడియో కాన్ఫరున్స్ ద్వారా పాల్గొంటానన్న సిఎం రేవంత్ ప్రజాభవన్ సమావేశంలో సిఎం రేవంత్ ఉద్ఘాటన**




# రుణమాఫీ

## రైతులకు తీరనున్న బెంగ

### నేడు బ్యాంక్ ఖాతాల్లో పడనున్న నగదు

### లక్ష వరకు నేటి సాయంత్రానికి జమ

### బ్యాంకర్లకు ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వం

### రైతులకు సందేశం ఇవ్వనున్న సిఎం రేవంత్

**నగరంలో వీధి కుక్కల స్వైరవిహారం జవహర్ నగర్‌లో కుక్కల దాడిలో బాలుడు మృతి ఘటనపై తీవ్రంగా స్పందించిన సిఎం రేవంత్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం**

**వరంగల్ డిక్లరేషన్ ద్వారా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. ఆగస్టు 15లోగా మాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చాం. ఈ హామీ అమలుచేస్తే ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని నిపుణులు చెప్పారు. రాహుల్ మాట ఇచ్చారంటే.. అది జరిగి తీరుతుందనే నమ్మకం ప్రజలకు కలిగించడం మా బాధ్యత. అందుకే ఈ విషయంలో వెనక్కి తగ్గలేదు. గతంలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ రూ.28 వేల కోట్లు కూడా రుణమాఫీ చేయలేకపోయారు.**

**సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్: రైతు రుణమాఫీ అమలుకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు కీలక సూచన చేశారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్ల గురించి ఇప్పటికీ చెప్పుకుంటూ ఉన్నామని గుర్తుచేశారు. రేపు రైతు రుణమాఫీ గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని చేప్పడానికే రూ. 2 లక్షల రుణ మాఫీని అమలు చేస్తున్నామని వివరించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు తాను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికలకు కనెక్ట్ అవుతానని చెప్పారు. రైతు వేదికలో రైతులంతా సమావేశం కావాలని, ఇది రాహుల్ గాంధీ చెప్పారని చెప్పండని కాంగ్రెస్ కేడర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని చెప్పారు. తన జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని అన్నారు. గురువారం సాయంత్రం 4గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. రూ.7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్తాయని అన్నారు. నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తామని వివరించారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని తెలిపారు. టీపీసీసీ కార్యవర్గ సమావేశం బుధవారం ప్రజా భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, సీతక్క తదితరులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, రాం చంద్రు నాయక్ పాల్గొన్నారు. ప్రభుత్వం రేపు(గురువారం) రుణమాఫీ చేయనున్న నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. పీసీసీ చీఫ్ రేవంత్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాకి పలు కీలక విషయాలు వెల్లడించారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని చెప్పామని చెప్పిన దాని కంటే ముందే రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారని గుర్తుచేశారు. రుణమాఫీ చేస్తామని చెబితే ఇది అసాధ్యమని చాలామంది అన్నారని చెప్పారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని సాధ్యమని నిరూపించామని అన్నారు.

## తెలుగులో రుణమాఫీ మార్గదర్శకాలు



హైదరాబాద్: రుణమాఫీ మార్గదర్శకాలకు సంబంధించిన జీవోను తెలంగాణ ప్రభుత్వం తెలుగులో ఇవ్వడం అభినందనీయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు తొలిసారి తెలుగులో జారీ చేయడం చాలా సంతోషకరం. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉత్తర్వులు సహా పరిపాలనకు సంబంధించిన అంశాలు తెలుగులో జారీ చేయాలని నేను ఎప్పటినుంచో సూచిస్తున్నా. ప్రజల కోసమే పరిపాలన అయినప్పుడు వారికి సులువుగా అర్థమయ్యే భాషలోనే ప్రభుత్వ ఉత్తర్వులు, పరిపాలనకు సంబంధించిన ఇతర సమాచారం ఉండాలి. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇకనుంచి అన్ని ఉత్తర్వులను, సమాచారాన్ని పూర్తిగా తెలుగులోనే అందించాలని ఆకాంక్షిస్తున్నా' అని వెంకయ్య నాయుడు పోస్ట్?చేశారు. తొలిసారి తెలుగులో జీవో ఇవ్వడం తెలుగువాళ్లందరికీ ఆనందకరమని ప్రముఖ కవి -ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. 'తెలుగు కవులు, రచయితలు, భాషాభిమానులు ఎప్పటి నుంచో కోరుకుంటున్న 'తెలుగు జీవో' ఇప్పుడు వచ్చింది ఇప్పటికి ఇది ఒక చరిత్ర. తెలంగాణ ప్రభుత్వ భాషాభిమనం లోకానికి ప్రకటితమైందని అన్నారు.

## మహారాష్ట్రలోని గడ్చిరోలిలో

# భారీ ఎన్‌కౌంటర్




**ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి**




# ప్రాజెక్టులకు

## మరో రూ.11 వేల కోట్లు కావాలి

**రాష్ట్రంలో తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టును సాగులోకి తీసుకొచ్చేలా ప్రాజెక్టుల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.**

**నెలాఖరులో సదర్మాట్, ఆగస్టు 15న రాజీవ్‌గాంధీ కాలువ ప్రారంభం**

**మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై 20న ఢిల్లీకి అధికారులు**

**నీటి పారుదల శాఖ సమీక్షలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



## బాధ్యతలు స్వీకరించిన నేరెళ్ల శారద

హైదరాబాద్: తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్పర్సన్‌గా నేరెళ్ల శారద బాధ్యతలు స్వీకరించారు. బుధవారం బుద్ధభవన్‌ఓ ఆమె బాధ్యతలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క తదితరులు హాజరయ్యారు. శారదకు అభినందనలు తెలిపారు.

## కేదార్‌నాథ్ ఆలయాన్ని పోలిన ఆలయం

### ఎల్లంపేటలో భూమిపూజ చేసిన ఈటెల



హైదరాబాద్: ఉత్తరాదిన ఎంతో విశిష్టత కలిగిన దేవాలయాన్ని తెలంగాణలో అందులోనూ హైదరాబాద్ లో నిర్మించబోతున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కేదార్ నాథ్ ఆలయాన్ని పోలి ఉండేలా ఒక ఆలయాన్ని నిర్మిస్తున్నారు. మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో బుధవారం ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య, కమల్ నారాయణదాసు మహారాజ్ లు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్ ఏసీబీ బి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర భారత దేశంలో ఎంతో ప్రఖ్యాతిగాంచిన కేదార్ నాథ్ ఆలయాన్ని ఇక్కడ నిర్మించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. చార్ ధామ్ యాత్రకు వెళ్లేందుకు వీలుకాని వారెవరైనా ఇక్కడ నిర్మించబోతున్న కేదార్నాథ్ ఆలయాన్ని దర్శించుకోవచ్చని అన్నారు.

# నగరంలో వీధి కుక్కల స్వైరవిహారం

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో కుక్కల దాడులు నిత్యకృత్యమైపోయాయి. రోజూ ఏదో ప్రాంతంలో కుక్కల దాడులు చూస్తూనే ఉన్నాం. తాజాగా మరో చిన్నారి ప్రాణం తీశాయి కుక్కలు. పాలకులు మారినా, కొత్త అధికారులు పగ్గాలు చెపడుతున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండటం లేదు. జిహెచ్ఎంసీ పరిధిలో వీధి కుక్కల దాడిలో మరో బాలుడు బలియ్యాడు. మంగళవారం సాయంత్రం రెండేళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి చేసి పీక్కుతిన్నాయి. ఈ దారుణ సంఘటన మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ లో చోటుచేసుకుంది. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వికలాంగుల కాలనీలో రెండేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. దీంతో కుటుంబంతోపాటు కాలనీలో విషాదం నెలకొంది. .జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత కొద్ది నెలలుగా వీధి కుక్కలు సైర విహారం చేస్తున్నాయని?అయినప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే వీధికుక్కలు రెచ్చిపోతున్నాయని మండిపడుతున్నారు.

హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌లో ఇంటిబయట ఆడుకుంటున్న బాలుడిపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేశాయి. మంగళవారం రాత్రి విహాన్ అనే బాలుడు ఇంటి బయట ఆడుకున్న టైంలో కుక్కలు దాడి చేశాయి. విచక్షణరహితంగా పట్టి పీకేశాయి. స్థానికులు స్పందించి కుక్కలను తరిమేశారు. ఆ బాలుడిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విహాన్ పరిస్థితి విషమించింది. వైద్యులు ఎంతగా ప్రయత్నించినా పిల్లాడిని బతికించలేకపోయారు. ఈ ఉదయాన్ని ఆ బాలుడు చికిత్స తీసుకుంటూ కన్నుమూశాడు. ఎంతో ప్రేమగా పెంచుకున్న విహాన్ మృతితో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో కూరుకుపోయింది. విహాన్ లేడన్న తెలుసుకున్న ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. వారిని ఆపడం ఎవరి వల్లా కావడం లేదు. ఆ సీన్ చూసిన వారందరూ కంటతడి పెట్టుకున్నారు. వీది కుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. విహాన్ మృతి తనను ఎంతో కలచి వేసిందన్నారు.

# ప్రాజెక్టులకు మరో రూ.11 వేల కోట్లు కావాలి

హైదరాబాద్: రాష్ట్రంలో తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టును సాగులోకి తీసుకొచ్చేలా ప్రాజెక్టుల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి అదనంగా మరో రూ.11 వేల కోట్లు కేటాయించాలని ఆర్థిక శాఖను కోరనున్నట్లు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని జలసౌధలో వివిధ ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, భీమా, నారాయణపేట-కొడంగల్, అచ్చంపేట, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ-2, చిన్న కాళేశ్వరం, శ్రీపాద, లోయర్ పెన్‌గంగ తదితర ప్రాజెక్టుల నిర్మాణం, పురోగతిపై చర్చించారు. జులై నెలాఖరు నాటికి నిర్మల్ జిల్లా సదర్మాట్, ఆగస్టు 15న రాజీవ్‌గాంధీ కెనాల్(సీతారామ ప్రాజెక్టు)ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని ప్రకటించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రాజెక్టుల పనుల్లో వేగం పెంచి సకాలంలో పూర్తిచేయాలని గుత్తేదారులను ఆదేశించారు. త్వరలోనే నీటి పారుదల శాఖలో బదిలీలు, పదోన్నతులు చేపడుతామన్నారు.

ఈ ఏడాదిలో 6.5 లక్షల ఎకరాల ఆయకట్టు

"ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.10-11 వేల కోట్ల ఖర్చుతో కొత్తగా 6.5 లక్షల ఎకరాల ఆయకట్టును తీసుకువస్తాం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నీటి పారుదల ప్రాజెక్టుల సమీక్షలో సీఎం రేవంత్ ఇచ్చిన హామీల అమలుకు కోయిలసాగర్, కల్వకుర్తి ఎత్తిపోతలు, ఇతర ప్రాజెక్టులను సకాలంలో వంద శాతం పూర్తిచేయడంపై చర్చించాం. మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టులతో పాటు గోదావరి పరీవాహక ప్రాంతంలోని చిన్న కాళేశ్వరం, మోదీకుంట, లోయర్ పెన్‌గంగా, చనాఖా-కోర్టా, శ్రీపాద ఎల్లంపల్లి, జేసీఆర్‌డీఎల్ఐఎస్‌ల పూర్తికి రూ.8 వేల కోట్లు అవుతుందని అధికారులు అంచనా వేశారు. 2025 డిసెంబరు నాటికి అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసేందుకు అదనంగా మరో రూ.11 వేల కోట్లను బడ్జెట్‌లో కేటాయించాలని ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపిస్తాం. డ్యాం సేఫ్టీ అథారిటీతో చర్చలు

దిల్లీలో ఈ నెల 20న నీటి పారుదల శాఖ సలహాదారు, ముఖ్యకార్యదర్శి, నిపుణుల కమిటీ సభ్యులు.. జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్ఏ) ఛైర్మన్‌తో సమావేశం కానున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు, ఆనకట్టల భద్రతపై ఆ సమావేశంలో చర్చించిన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటాం. ఆయా బ్యారేజీలపై తీసుకున్న చర్యలు, పెండింగ్ అంశాలపై చర్చిస్తాం.గత ప్రభుత్వ అప్పులకే రూ.18 వేల కోట్లు

మధ్యంతర బడ్జెట్‌లో రూ.28 వేల కోట్లు కేటాయించగా అందులో రూ.18 వేల కోట్లు గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకే పోతున్నాయి. ఉద్యోగుల వేతనాలు, పింఛన్లకు మరో రూ.2 వేల కోట్లు ఖర్చు అవుతున్నాయి. అందుకే తక్కువ ఖర్చుతో నాణ్యమైన పనులను సకాలంలో పూర్తిచేసి ఎక్కువ ఆయకట్టుకు నీరందించేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రాజెక్టుల పురోగతిని ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించాం. నిర్మాణాలు తుదిదశకు చేరుకున్న ప్రాజెక్టులు ఏ కేటగిరీ కింద, తర్వాతి దశలోనివి బీ, సీ కేటగిరీల్లో ఉన్నాయి. ఏ కేటగిరీలో రూ.240.66 కోట్లతో 47,882 ఎకరాలు, బీ, సీ కేటగిరీల్లో రూ.7500 కోట్ల అంచనాతో 5,84,770 ఎకరాల ఆయకట్టును సాగులోకి తీసుకురానున్నాం' అని ఉత్తమ్ విలేకరులకు వివరించారు. ఈ సమీక్షలో నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రూ.లక్ష రుణమాఫీ

నమూనాను దేశం అనుసరించేలా ఉండాలి' అని ముఖ్యమంత్రి చెప్పారు. గోరంత చేసి, కొండంత ప్రచారం చేసుకుంటున్న మోదీచేసిన పనులు చెప్పుకోవడంలో, ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో వెనకబడి ఉన్నామని కాంగ్రెస్ నేతలతో రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గోరంత చేస్తే కొండంత ప్రచారం చేసుకుంటోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 7 నెలల స్వల్పకాలంలో సంక్షేమ, అభివృద్ధి, ఇతర కార్యక్రమాలకు రూ.30 వేల కోట్లు ఖర్చు చేసినా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యామని ఆయన చెప్పారు. ఇందులో పార్టీ వైఫల్యంతో పాటు ప్రభుత్వ వైఫల్యమూ ఉందన్నారు. బుధవారం ప్రజాభవన్‌లో పీసీసీ నేతలతో సీఎం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ, పార్టీ నేతలు మధుయాష్కీ, జీవన్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీసీసీ నేతలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం అంతర్గతంగా నేతలకు పలు విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. రూ.31 వేల కోట్లతో రుణమాఫీ అమలు చేస్తున్నామన్న విషయానికి విస్తృత ప్రచారం కల్పించాలని, ఈ మూడు రోజులూ రాష్ట్రమంతటా పండగ వాతావరణం కన్పించాలని, అంతటా దీనిపైనే చర్చ జరగాలని పార్టీ శ్రేణులకు స్పష్టం చేశారు. రైతు వేదికలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో బాణసంచా కాల్చాలని, బైక్ ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించాలని నిర్దేశించారు. ఎమ్మెల్యేలు, ఇటీవలి అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించాలన్నారు. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు 2004లో ఏకకాలంలో రుణమాఫీ చేశారని.. ఆ తర్వాత ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం మాత్రమే చేస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎంత గుర్తింపు వచ్చిందో రుణమాఫీకి అంతేస్థాయిలో ప్రజల్లో ఆదరణ వస్తుందన్నారు. కార్పొరేషన్ ఛైర్‌పర్సన్, ఇతర




పదవులు ఇచ్చింది పనిచేయడానికేనని.. ఎవరూ ఇంట్లో కూర్చోవద్దని సీఎం సూచించారు..రూపాయి.. రూపాయి పోగుచేసి రుణమాఫీ: భటిరుణమాఫీ అమలు చేసేందుకు నిద్రలేని రాత్రులు గడిపామని, రూపాయి.. రూపాయి పోగుచేసి ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్నారు. రేషన్‌కార్డులు లేని సుమారు ఆరు లక్షల మంది సహా అన్ని రైతు కుటుంబాలకు రుణమాఫీ చేస్తామన్నారు. ప్రతి ఓటరు దగ్గరకు వెళ్లి.. తలెత్తుకొని ప్రచారం చేయాలని నేతలకు సూచించారు. గతంలో మిగులు బడ్జెట్‌తో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీని నాలుగు దఫాలుగా పూర్తిచేసిందని, రూ.ఏడు లక్షల కోట్ల అప్పులతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ రూ.రెండు లక్షల వరకూ రుణమాఫీని నెలల వ్యవధిలోనే అమలు చేస్తోందని ఆయన చెప్పారు. హామీలు అమలు చేస్తున్నా క్షేత్రస్థాయిలో అనుకున్నంతగా ప్రచారం జరగడం లేదన్నారు.

పలువురి గైర్హాజరుపై సీఎం ఆగ్రహం

కీలకమైన పీసీసీ సమావేశానికి పలువురు ఎమ్మెల్యేలు, పీసీసీ ఆఫీస్ బేరర్లు హాజరు కాకపోవడంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి 57 మంది శాసనసభ్యులు మాత్రమే హాజరయ్యారు. సమావేశానికి రాని ఎమ్మెల్యేలు, పీసీసీ ఆఫీస్ బేరర్ల జాబితాను గురువారంలోగా తనకివ్వాలని పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు

టి.కుమార్‌రావుకు సూచించారు.

సమావేశం అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్,

అధికార ప్రతినిధి లోకేశ్ యాదవ్, గౌరీ సతీశ్ తదితరులు ప్రజాభవన్ ఆవరణలో సీఎం, ఉప ముఖ్యమంత్రిల ఫొటోలున్న ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు.

# ఆందోళన వద్దు..

## ఆరోగ్యంగానే ఉన్నా

హైదరాబాద్: ఆరోగ్యంగానే ఉన్నానని నటుడు, దర్శకుడు ఆర్.నారాయణమూర్తి తెలిపారు. తన ఆరోగ్యం విషయంలో అభిమానులు ఆందోళ చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నానని, దేవుడి దయవల్ల బాగానే కోలుకుంటున్నట్టు చెప్పారు. పూర్తిగా కోలుకున్న తర్వాత అన్ని వివరాలు వెల్లడిస్తానని నారాయణ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. నారాయణమూర్తికి ఏమైందంటూ సోషల్ మీడియాలో చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు.



# రుణమాఫీకి ఇన్ని షరతులా?



హైదరాబాద్: రైతులకు రూ.2 లక్షల రుణమాఫీకి ఎగనామం పెట్టేందుకే ప్రభుత్వం ఇన్ని రకాల షరతులు పెట్టిందని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు మండిపడ్డారు. రుణమాఫీకి సంబంధించిన మార్గదర్శకాలను చూస్తేనే.. రైతుల కష్టాలను తీర్చడం కంటే వారిని వడబోసే కార్యక్రమంపైనే ప్రభుత్వం ఎక్కువగా దృష్టిపెట్టిందనేది అర్థమవుతోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రతి రైతుకూ రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాట తప్పారని ఆరోపించారు. రుణమాఫీ నిబంధనలు సరళీకరించాలని, రుణం తీసుకున్న ప్రతి రైతుకూ మాఫీని వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు బాండ్ పేపర్ మీద రాసిచ్చిన 13 హామీలు సహా రుణమాఫీని కూడా ఆగస్టు 15లోగా అమలుచేస్తే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్న తన మాటకు కట్టుబడి ఉంటానని ఆయన స్పష్టంచేశారు. అసెంబ్లీ మీడియా హాలులో మంగళవారం ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు సంజయ్, ప్రశాంత్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, వివేకానంద, చింతా ప్రభాకర్‌లతో కలిసి హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.“ఎన్నికల ముందు కుటుంబానికి ఒక్కరికే రుణమాఫీ చేస్తామని, రేషన్‌కార్డు ఉన్న వాళ్లకే అని చెబితే సరిపోయేది కదా! ఆ రోజు అందరికీ రుణమాఫీ అని చెప్పి.. ఇప్పుడేమో కుటుంబానికి ఒక్కరికే అంటున్నారు. ఇదెక్కడి పద్ధతి? బ్యాంకులు పాస్‌బుక్‌లు చూసి రుణమిచ్చాయి గానీ... రేషన్‌కార్డులు చూసి ఇవ్వలేదు. చాలా కుటుంబాల్లో ఆస్తులు పంచుకున్నారుగానీ, రేషన్‌కార్డు మాత్రం ఒక్కటే ఉంది. అనేకమంది కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని 7 నెలలు దాటినా ఇప్పటివరకూ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో పాస్‌బుక్‌నే ప్రామాణికంగా తీసుకోవాలి. పీఎం కిసాన్ డేటాను పరిగణనలోకి తీసుకుంటే 60 శాతం మంది రైతులు రుణమాఫీకి దూరమవుతారు. రూ.2 లక్షలకు పైగా అప్పున్న రైతులు.. దాన్ని కడితేనే రుణమాఫీ చేస్తామంటున్నారు.

అంటే అప్పు కట్టేందుకు అప్పు తెచ్చుకో అన్నట్లుంది. ఈ పథకాన్ని స్వల్పకాలిక పంట రుణాలకు వర్తింపజేస్తుండటంతో బత్తాయి, మామిడి తోటలు, పామాయిల్ వంటి రైతులకు వర్తించదు. పంట తీవ్రంగా నష్టపోయినప్పుడు రుణాలను రీషెడ్యూల్ చేస్తారు. వారికి మాఫీ లేదని చెప్పడం దుర్మార్గం. గ్రూపుగా పంటలు వేసిన వారికి కూడా పథకం వర్తింపజేయకపోవడం అన్యాయం. డిసెంబరు 12, 2018 కంటే ముందు తీసుకున్న అప్పులను కూడా మాఫీ చేయాలి. ప్రభుత్వం రుణమాఫీ షరతులను విరమించుకోకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం” అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



# భారీ ఎన్‌కౌంటర్

**గడ్చిరోలి:** మహారాష్ట్రలోని గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. చత్తీస్‌గఢ్ సరిహద్దులోని వండోలి గ్రామం సమీపంలో 12 నుంచి 15మంది మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందడంతో ఉదయం 10గంటల సమయంలో డిప్యూటీ

ఎస్పీ సారథ్యంలో పోలీసులు ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య మధ్యాహ్నం మొదలైన భీకర కాల్పులు సాయంత్రం వరకు కొనసాగాయని పోలీసు అధికారులు తెలిపారు. దాదాపు ఆరు గంటల పాటు కాల్పులు జరగ్గా.. ఇప్పటివరకు 12మంది మృతదేహాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. అలాగే, మూడు ఏకే-47 తుపాకీలతో పాటు ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో తిపాగడ్ దళం ఇంఛార్జి డీవీసీఎం లక్ష్మణ్ ఆత్రం అలియాస్ విశాల్ ఆత్రం ఉన్నట్లు గుర్తించామని పోలీసులు వెల్లడించారు. మిగతా మృతదేహాలను గుర్తించేందుకు

ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మృతుల్లో ఇద్దరు తెలుగువాళ్లు ఉన్నట్లు సమాచారం. మరోవైపు, ఈ కాల్పుల్లో ఒక జవాన్‌కు బుల్లెట్ గాయాలు కాగా.. చికిత్స నిమిత్తం నాగ్‌పూర్‌కు తరలించారు.

# దుబాయ్ యువరాణి షేఖా మహ్రా బిన్త్ సంచలన ప్రకటన



**దుబాయ్:** దుబాయ్ యువరాణి షేఖా మహ్రా బిన్త్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ (30) ఓ సంచలన ప్రకటన చేసింది. ఇన్‌స్టాగ్రామ్ మాధ్యమం ద్వారా తన భర్త షేక్ మనా బిన్ హమమ్మద్ బిన్ రషీద్ బిన్ మనా అల్ మక్తూమ్‌కి (30) విడాకులు ఇచ్చింది. ఇస్లాం మతం ప్రకారం.. ట్రిపుల్ తలాక్‌తో విడాకులు ఇస్తున్నట్లు ఆమె ఇన్‌స్టాలో పోస్టు పెట్టింది. అంతేకాదు.. తాను విడాకులు ఇవ్వడానికి గల కారణం ఏంటో కూడా ఆ పోస్టులోనే రివీల్ చేసింది. ఇతర సహచరులతో బిజీగా ఉన్నారు కాబట్టి, ఈ విడాకులు ప్రకటిస్తున్నానని ఆమె బాంబ్ పేల్చింది. ప్రియమైన భర్త.. మీరు ఇతర సహచరులతో ఎక్కువ కాలం గడుపుతున్నారు. కాబట్టి.. మీకు విడాకులు ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. నేను మీకు విడాకులు ఇస్తున్నా.. నేను మీకు విడాకులు ఇస్తున్నా.. నేను మీకు విడాకులు ఇస్తున్నా (ట్రిపుల్ తలాక్. ఇకపై మీరు జాగ్రత్తగా ఉండండి.. ఇట్లు మీ మాజీ భార్య' అంటూ షేఖా మహ్రా ఆ ఇన్‌స్టా పోస్టులో రాసుకొచ్చింది. వీళ్లిద్దరు విడిపోతున్నారని గత కొన్ని రోజుల నుంచే పుకార్లు షికారు చేస్తున్నాయి. ముఖ్యంగా.. తన కూతురితో ఓ ఫోటో పోస్టు చేసి, 'ఇద్దరం మాత్రమే' అంటూ క్యాప్షన్ పెట్టినప్పుడు ఆ రూమర్లు ఊపందుకున్నాయి. ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకోవడంతో పాటు తమతమ ఫోటోలు కూడా డిలీట్ చేశారు. ఇప్పుడా రూమర్లను నిజం చేస్తూ.. మహ్రా విడాకులు ప్రకటించింది. దిలావుండగా.. దుబాయ్‌లో ప్రముఖ

వ్యాపారవేత్త అయిన షేక్ మనా బిన్ మహమ్మద్‌తో షేఖా మహ్రాకు గతేడాది మే నెలలో వివాహం జరిగింది. వీళ్లు పెళ్లి చేసుకున్న రెండు నెలల తర్వాత.. ఈ జంటకి ఓ పండంటి కుమార్తె పుట్టింది. బిడ్డ పుట్టినప్పుడు.. ఇది తమ జీవితంలో ఎంతో అద్భుతమైన క్షణాలు అంటూ సోషల్ మీడియాలో తమ భావోద్వేగాలను కూడా పంచుకున్నారు. ఇంతలోనే ఏమైందో ఏమో తెలీదు కానీ.. వీళ్లిద్దరి మధ్య దూరం పెరగడం, అది విడాకుల దాకా రావడం జరిగింది. కాగా.. షేఖా మహరా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వైస్ ప్రెసిడెంట్, ప్రధాన మంత్రి, దుబాయ్ పాలకుడి కుమార్తె. యూఏఈలోని డిజైనర్లు, మహిళల హక్కుల కోసం పోరాడే ధీర వనిత.

# ఉద్యోగాల పేరుతో టోకరా

## ఖమ్మం జిల్లా వాసి అరెస్ట్

**హైదరాబాద్:** మల్టీనేషనల్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ ఓ వ్యక్తిని దారుణంగా మోసం చేశారు సైబర్ క్రైమ్ నిందితుడు. బాధితుడి వద్ద నుంచి ఏకంగా 5.7 లక్షలు కాజేశారు. ఈ కేసులో ఒకరిని అరెస్ట్ చేయగా.. పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. హైదరాబాద్‌లో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బాధితుడు జగదీష్ హైదరాబాద్‌లో నివాసముంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. అయితే, ఇంతలో గుర్తు తెలియని వ్యక్తి కాల్ చేసి ఆన్‌లైన్ డేటా ఎంట్రీ ఉద్యోగం ఉందని.. పనితీరు నచ్చితే మల్టీనేషన్ కంపెనీలో ఉద్యోగం కల్పిస్తామంటూ నమ్మబలికారు. అది నమ్మిన బాధితుడు.. అతను చెప్పిన ప్రతీది చేశాడు. అలా మొత్తం రూ. రూ. 5,73,208 నిందితులకు సమర్పించుకున్నాడు. చివరకు తాను మోసపోయినట్లు గ్రహించి.. సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడు బిందె పవన్ కళ్యాణ్ ఖమ్మం జిల్లాలోని ఇల్లందు వాసిగా గుర్తించి అరెస్ట్ చేశారు. అతనిపై కేసులు నమోదు చేశారు. నిందితుడు గతంలో ఇంటర్నెట్ కేఫ్ నడిపేవాడని.. డబ్బును సంపాదించే ఉద్దేశంతో చెడుమార్గంలో నడిచాడని పోలీసులు వివరించారు. ఈ క్రమంలోనే 'టీక్యూఆర్ కంపెనీ' పేరుతో ప్రజలకు ఫోన్ చేసి.. ఉద్యోగం పేరుతో మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.

# మీ పిల్లలు మొండిగా తయారయ్యారా..






మూడు నాలుగేళ్లు వచ్చేవరకూ పిల్లలు చేసే పనులన్నీ ముద్దు ముద్దుగా అనిపిస్తాయి. అయితే ఆ తర్వాత అలానే గారాబం చేస్తుంటే.. వాళ్లు చేసే పనులు మితిమీరుతుంటాయి. చెప్తే వినకపోవడం, మంచి మాటలు చెవికెక్కించుకోకపోవడం, వాళ్లు చెప్పేది-చేసేదే కరక్ట్ అన్న ధోరణి కనిపిస్తుంటుంది. ఇలానే కొనసాగితే.. భయపెట్టినా.. కొట్టినా మాట వినరు. పిల్లలు మొండిగా ఉంటే.. ప్రత్యక్షంగా వాళ్లే కాదు.. పరోక్షంగా తల్లిదండ్రులూ ఇబ్బందిపడాల్సి ఉంటుంది. మీ పిల్లలు మొండిగా ప్రవర్తిస్తుంటే.. ఎలా కంట్రోల్ చేయాలో ఈ స్టోరీలో చూద్దాం. అతి గారాబం వద్దు.. చాలా మంది తల్లిదండ్రులు పిల్లలు కోరిందల్లా ఇస్తూ ఉంటారు, ఏం చేసినా చూసీ చూడనట్లుగా వదిలేస్తుంటారు. అయితే ఈ అతిగారాబమే వాళ్లను మొండిగా తయారు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మీ పిల్లలకు అవసరమైన వస్తువులైతే.. స్థోమతకు తగ్గట్లు కొనివ్వండి. లేదంటే నో చెప్పడానికి వెనుకాడొద్దు. దానికి కారణం కూడా వాళ్లకు అర్థం అయ్యేట్లు చెప్పండి.

ఆ కోపం వారిపై వద్దు.. ఆఫీస్ సమస్యలు, కుటుంబ సమస్యల కారణంగా తలెత్తే ఒత్తిళ్లను పిల్లలపై చూపే పేరెంట్స్ చాలామందే ఉంటారు. దీనివల్ల పిల్లల మనసు ఎంతో నొచ్చుకుంటుంది. మీ కోపం పిల్లల మనసులో నెగటివ్ ప్రభావం చూపుతుంది. ఇది వారికి క్రమంగా మ్నొండిగా మారుస్తుంది.

కొట్టొద్దు.. పిల్లల ప్రవర్తన ఒక్కోసారి మనకు నచ్చకపోవచ్చు. అలాంటప్పుడు వారిని తిట్టో, కొట్టో మార్చుకోవచ్చనుకుంటారు చాలామంది తల్లిదండ్రులు. నిజానికి దీనివల్ల వాళ్లు మరింత మొండిగా తయారయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి మీరే ఓపిక వహించి వారికి విషయాన్ని సున్నితంగా వివరించాలి. ప్రేమగా చెప్పండి.. క్రమశిక్షణ పేరుతో ప్రతి చిన్నదానికీ పిల్లలకు పనిష్మెంట్ ఇవ్వడం మంచిది కాదు. అది వారిలో మొండితనాన్ని పెంచుతుంది. తల్లిదండ్రులేది చెప్పినా దానికి వారు వ్యతిరేకంగా ఆలోచిస్తారు. మంచి ప్రవర్తన, సమయపాలనపై అవగాహన కలిగించాలి. ప్రేమగా, మృదువుగా మాట్లాడితేనే పిల్లలు వింటారు. తప్పుఒప్పులు వివరించండి.. పిల్లల ప్రవర్తన ఒక్కోసారి మనకు నవ్వు తెప్పిస్తుంటుంది. ముఖ్యంగా వాళ్లకు తెలియక చేసిన కొన్ని తప్పులు సరిదిద్దడానికి బదులు మనం నవ్వామంటే.. వాళ్లు అదే కరెక్ట్ అనే భావనలోకి వెళ్లిపోతారు. కాబట్టి తప్పొప్పుల గురించి వారికి నెమ్మదిగా వివరించి చెప్పాలి.

# అన్‌వాంటెడ్ హెయిర్‌ని దూరం చేసే ప్యాక్







అందంగా ఉండడమంటే ఎవరికి ఇష్టముండదు చెప్పండి. స్కిన్ కేర్ అనేది చాలా ముఖ్యం. చర్మాన్ని కాపాడుకోవాలంటే మంచి పోషకాహారం తీసుకోవాలి. వయసు పెరిగే కొద్దీ చాలా మందికి కొన్ని సమస్యలు వస్తాయి. హార్మోన్ల మార్పుల కారణంగా ముఖంపై అవాంఛిత రోమాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా ఆడపిల్లల్లో ఇది చాలా ఇబ్బందిగా ఉంటుంది. వీటిని తీసుకునేందుకు లేజర్ ట్రీట్‌మెంట్ తీసుకోవడం చేస్తుంటారు. అయితే, ఇది ఖర్చుతో కూడుకున్న పని. ఎలాంటి ఖర్చులేకుండా కొన్ని టిప్స్ పాటించడం వల్ల అవాంఛిత రోమాలు దూరమవుతాయి.

ఓట్స్‌తో.. ఓట్స్ కూడా స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేస్తుంది. ఇది స్కిన్‌ని ఎక్స్‌ఫోలియేట్ చేయడంతో పాటు మురికిని తొలగిస్తుంది. పండ్లలోని అనేక భాగాలు చర్మ సంరక్షణకు చాలా ముఖ్యమైనవి. ఓట్స్ 2 టేబుల్ స్పూన్ల పరిమాణంలో తీసుకుని పొడి చేయాలి. ఇందులో అరటిపండుని గుజ్జులా చేయాలి. ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల బాగా మసాజ్ చేయాలి. ఆరిన తర్వాత క్లీన్ చేయాలి.

తెల్లసొన, బియ్యం పిండి.. కోడిగుడ్డులో తెల్లసొన, బియ్యంపిండి చర్మ సంరక్షణకు చాలా మంచిది. ఓ చిన్న గిన్నెల్లో గుడ్డుని పగులగొట్టండి. అందులో తెల్లసొన తీసి అందులోని బియ్యంపిండిని కలపండి. పేస్టులా చేసి ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల తర్వాత క్లీన్ చేయండి...

నిమ్మ.. అవాంఛిత రోమాలు దూరం చేయడంలో నిమ్మ బాగా హెల్ప్ చేస్తుంది. ముందుగా రెండు టేబుల్ స్పూన్ల చక్కెర, నిమ్మరసం బాగా కలపాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని సుమారు మూడు నిమిషాలు వేడి చేసి కొద్దిగా నీరు పోసి కలపండి. ఇది మందంగా ఉంటే మరింత నీరు పోసి వ్యాక్స్‌లా చేయండి. దీనిని గోరువెచ్చగా ఉన్నప్పుడే ముఖానికి అప్లై చేయాలి వాక్సింగ్ స్ట్రిప్స్ దానిపై పెట్టి ప్రెస్ చేసి ఒకేసారి లాగండి. ఇది జుట్టు పెరిగే దానికి అపోజిట్ డైరెక్షన్‌లో చేయండి.

బొప్పాయిపండుతో.. స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేయడంలో పపైన్ అనే ఎంజైమ్ బాగా పనిచేస్తుంది. ఇది వెంట్రుకల కుదుళ్ళని విచ్ఛిన్నం చేసి జుట్టు పెరుగుదలని ఆపుతుంది. కాబట్టి, బాగా పండిన బొప్పాయి పండు గుజ్జుని తీసుకుని అందులో కొద్దిగా పసుపు వేసి పేస్టులా చేయండి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు మసాజ్ చేయాలి. ఆ తర్వాత నీటితో క్లీన్ చేయాలి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# తినకుండా ఎక్సర్‌సైజ్ చేయాలా..






చాలా మంది ఉదయాన్నే ఖాళీ కడుపుతో వర్కౌట్ చేస్తారు. మహా అయితే నీటిని మాత్రమే తీసుకుంటారు. ఇలా చేయడం మంచిదేనా తెలుసుకోండి. వర్కౌట్ చేయడం మంచిది. కానీ, అది ఎప్పుడు చేయాలి. ఎలా చేయాలనేది తెలిసి ఉండాలి. ఉదయాన్నే ఎక్కువ మంది పరగడపున వర్కౌట్ చేస్తారు. రాత్రి నుంచి ఏం తినకుండా దాదాపు 10 నుంచి 14గంటల తర్వాత వర్కౌట్ చేస్తారు. దీనినే ఫాస్టెడ్ వర్కౌట్ అంటారు. మరికొంతమంది బ్రేక్‌ఫాస్ట్ చేసి వర్కౌట్ చేస్తారు. ఇందులో ఏది మంచిదో తెలుసుకోండి.

ఖాళీ కడుపుతో.. ఏం తినకుండా వర్కౌట్ చేస్తే బాడీలోని కొలెస్ట్రాల్ తగ్గుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ, ఇది శరీరం స్పందించే తీరుపై ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా పనిచేస్తుంది.

తినకుండా వర్కౌట్.. ఏం తినకుండా వర్కౌట్ చేసినప్పుడు ఇన్సులిన్ స్థాయిలు సాధారణంగా తక్కువగా ఉంటాయి. ఇది మీ బాడీని శక్తి కోసం నిల్వ చేసి కొవ్వుని కరిగించే ప్రయత్నం చేస్తుంది. ఇది బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. కొన్ని అధ్యయనాలు వర్కౌట్స్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయని సూచిస్తున్నాయి. చాలా మంది బ్రేక్‌ఫాస్ట్ చేయడం కంటే ముందుగానే ఖాళీ కడుపుతో వర్కౌట్ చేస్తే తేలిగ్గా, ఈజీగా వర్కౌట్ చేయొచ్చు అని అనుకుంటారు.

శక్తి తగ్గుతుంది.. పరగడుపున వర్కౌట్ చేస్తే కొంతమందికి శక్తి తగ్గుతుంది. ఇది వర్కౌట్ సరిగ్గా చేయకుండా అడ్డుకుంటుంది. ఖాళీ కడుపుతో చేస్తే ఎక్కువ ఎఫర్ట్‌తో చేసే వర్కౌట్స్ చేయడం కుదరదు. ఇది మీరు కూడా అనుభవించే ఉంటారు. కొద్దిగా తిని.. ఖాళీ కడుపుతో వర్కౌట్ చేయడం కొంతమందికి నచ్చొచ్చు. కొంతమందికి నచ్చకపోవచ్చు. అలాంటప్పుడు మీరు వర్కౌట్‌కి ముందు తేలికపాటి ఫుడ్ తినాలి. అవి నట్స్, గ్రెయిన్స్, ఏవైనా పండ్లు ఇలా తింటే పోషకాలు నిండి మీకు హెల్ప్ అవుతుంది. బరువు తగ్గాలను కుంటే.. మీరు బరువు తగ్గాలని వర్కౌట్ చేయాలనుకుంటే తక్కువ ఎఫెక్ట్‌తో ఉన్న వర్కౌట్ చేయండి. అదే విధంగా హైడ్రేటెడ్‌గా ఉండాలి. కాబట్టి, మీరు వర్కౌట్‌కి ముందు, చేసేటప్పుడు, తర్వాత నీరు తాగడం మంచిది.

వర్కౌట్ తర్వాత.. కండరాల బలానికి, గ్లైకోజెన్ నిల్వలు తిరిగి పొందేందుకు ప్రోటీన్, కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉన్న పోషకాహారం తీసుకోండి. బరువు తగ్గడానికి ఖాళీ కడుపుతో వర్కౌట్ చేయడం ఒక్కటే మార్గమని, ఇది మీకు ఇబ్బందిగా అనిపిస్తే హాయిగా ఏదైనా తిని వర్కౌట్ చేయడం మంచిది.

# లంగ్స్ ప్రాబ్లమ్స్ రాకుండా...







ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవం సందర్భంగా ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి. ఎలాంటి సమస్యలు వస్తాయి. వీటిని ఎలా గుర్తించాలి. ఇలాంటి పూర్తి వివరాలన్నీ డా. శ్రీనివాసన్ (వి. కన్సల్టెంట్ అండ్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్, గ్లెనెగల్స్ హెల్త్ సిటీ) ఏం చెబుతున్నారో చూద్దాం. దీని వల్ల ఊపిరితిత్తులని ముందునుంచి కాపాడుకోవచ్చు.

ఊపిరితిత్తుల పనితీరు.. ఊపిరితీసుకోకుండా బ్రతకడం చాలా కష్టం. ఊపిరి పీల్చుకోవడానికి, వదులడానికి ఊపిరితిత్తులు చాలా ముఖ్యం. అయితే, కొన్ని సమస్యలు ఊపిరితిత్తుల పనితీరుకి అడ్డుపడతాయి. అవి ఆస్తమా, టీబీ, క్షయ, అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, స్లీప్ ఆప్నియా, న్యూ మోనియా ఇన్‌ఫెక్షన్, శ్వాస ఆడకపోవడం, రెస్ట్ లేకపోవడం, అలసట వంటివి ఉంటాయి. చాలా సందర్భాల్లో ఇన్ఫెక్షన్ అనేది గాలితో వస్తుంది. గాలిని పీలుస్తారు. క్రమంగా ఊపిరితిత్తులపై ఎఫెక్ట్ పడి న్యూమోనియా వస్తుంది.

ఎప్పుడు సమస్య.. సమస్య రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. ధూమపానం, కాలుష్యం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు అన్ని దేశాల్లో ప్రజలను ప్రభావితం చేస్తాయి. అయితే, అవగాహన లేకపోవడం, సరైన లైఫ్‌స్టైల్ లేకపోవడం, వాయు కాలుష్యం, కెమికల్స్, సరిగ్గా లేని వాతావరణంలో ఉండడం, ధూమానం, వాయుకాలుష్యం , వాతావరణం మార్పుల కారణంగా ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయి. వీటి నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో తెలుసుకోండి.

పొల్యూషన్ కంట్రోల్.. లంగ్స్ హెల్దీగా ఉండేందుకు పొల్యూషన్‌కి దూరంగా ఉండాలి. పర్యావరణం పరిశుభ్రంగా ఉంటేనే మనం, మన లంగ్స్‌ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, లంగ్స్ ద్వారా శ్వాస బాడీలోకి వెళుతుంది. ఊపిరితిత్తులు ఏం చేస్తాయంటే బయటి కాలుష్య కారకాలను ఫిల్టర్ చేసి లోపలికి పంపడం, కానీ, కొన్ని కంటికి కనిపించని కారకాలు లోపలికి వెళ్ళినప్పుడు సమస్యలు మొదలవుతాయి. ముఖ్యంగా ఫ్యాక్టరీస్ నుంచి వచ్చే కెమికల్స్ విషయంలో కొన్ని చట్టాలు ఉన్నా, వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలి.

ఇంట్లో ఏం చేయొచ్చు.. అదే విధంగా ఇంట్లోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అలర్జీ, దుమ్ము, శిలీంధ్రాలు పెరగకుండా చూసుకోవాలి. అందుకోసం ఇంటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలి. దోమలు లేకుండా చూసుకోవాలి. వీటికోసం కెమికల్స్ రాసిన లిక్విడ్స్ వాడాల్సిన అవసరం లేదు. నేచురల్‌గా దూరం చేయండి. వీటితో పాటు ఇంట్లోనూ మంచి స్మెల్ రావడం కోసం రకరకాల ఫ్రెషనర్స్, ఫ్లోర్ క్లీనింగ్ లిక్విడ్స్ వాడతారు. ఇవి కూడా నేచురల్‌వి అయితే మంచిది.

ట్రీట్‌మెంట్.. ఈ సమస్యని ముందుగానే గుర్తించాలి. ఎక్కువ రోజులు అయితే, బాడీ మొత్తం ఈ సమస్య పాకుతుంది. అందుకే ముందు నుంచే ఈ సమస్య రాకుండా చూసుకోవాలి. ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. పొగత్రాగడం తగ్గించాలి. పొగాకుకి దూరంగా ఉండాలి. హెల్దీ వెయిట్ మెంటెయిన్ చేయాలి. దీనికోసం వర్కౌట్ చేయాలి. బరువు తగ్గించాలి. బరువు పెరగడం స్లీప్ ఆప్నియా కు కారణమవుతుంది. ఏదైనా వర్కౌట్ చేయడం అలవాటు చేసుకోండి. కాలుష్యానికి దూరంగా ఉండండి ఇంట్లో అలర్జీలు, దుమ్ము, శిలీంధ్రాల అభివృద్ధిని తగ్గించండి. న్యూమోనియా వ్యాక్సినేషన్ తీసుకోండి. ప్రతి సంవత్సరం కూడా సెప్టెంబర్ నుండి డిసెంబర్ టైమ్‌లో కచ్చితంగా వ్యాక్సిన్స్ ఇస్తారు. నిపుణుల సలహాతో వీటిని తీసుకోవచ్చు. వీటి కారణంగా ఫ్యూచర్‌లో వచ్చే సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. కాబట్టి, ముందు నుంచి ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

పొల్యూషన్ కంట్రోల్.. లంగ్స్ హెల్దీగా ఉండేందుకు పొల్యూషన్‌కి దూరంగా ఉండాలి. పర్యావరణం పరిశుభ్రంగా ఉంటేనే మనం, మన లంగ్స్‌ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, లంగ్స్ ద్వారా శ్వాస బాడీలోకి వెళ్తుంది. ఊపిరితిత్తులు ఏం చేస్తాయంటే బయటి కాలుష్య కారకాలను ఫిల్టర్ చేసి లోపలికి పంపడం, కానీ, కొన్ని కంటికి కనిపించని కారకాలు లోపలికి వెళ్ళినప్పుడు సమస్యలు మొదలవుతాయి.

# పడుకునే ముందు వాము నీటిని తాగితే...





వాముని చాలా మంది వంటల్లో ఎక్కువగా వాడతారు. కొంతమందికి వీటిలోని గొప్ప గుణాలు తెలుసు కాబట్టి, వీటిని అనేక సమస్యల్ని దూరం చేసేందుకు వాడతారు. వీటిని రోజువారీ మన ఆహారంలో కూడా తీసుకోవచ్చు. రాత్రి పడుకునే ముందు వాముని తీసుకుంటే చాలా లాభాలు ఉన్నాయి. మరి ఎలా తీసుకోవాలి, తీసుకుంటే ఏమేం లాభాలు ఉన్నాయో పూర్తి వివరాలు తెలుసుకోండి.

పంటి నొప్పి.. అదే విధంగా వాము వాటర్ పంటి నొప్పిని తగ్గిస్తుంది. ఇందుకోసం వాము పొడిని ఆలివ్ ఆయిల్ కొద్దిగా, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే పంటి నొప్పి తగ్గడమే కాకుండా నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. దీంతో పాటు నోటి పరిశుభ్రతలో కూడా హెల్ప్ చేస్తుంది.

పీరియడ్స్ నొప్పి.. అదే విధంగా వాము నీటిని తాగడం వల్ల మహిళలకి పీరియడ్స్ టైమ్‌లో వచ్చే తిమ్మిర్లు, కడుపు నొప్పి దూరమవుతుంది. పొత్తి కడుపు కూడా చాలా వరకూ తగ్గుతుంది. కాబట్టి, ఈ వాటర్‌ని తాగడం మంచిది. బరువు తగ్గడం.. ఇలా రాత్రి పడుకునే ముందు వాము నీటిని తాగడం వల్ల బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం పొడినైనా వాడొచ్చు. లేదా వాముని డైరెక్ట్‌గా తీసుకోవచ్చు. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచండి. దీనిని ఫిల్టర్ చేసి తాగాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే బరువు కూడా తగ్గుతారు. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి.



రాత్రి వాముని పడుకునే ముందు తీసుకోవాలి. ఇందులో ముందుగా వాముని పొడిలా చేయాలి. తర్వాత ఆ వాముని టీ స్పూన్ కంటే కాస్తా తక్కువ పరిమాణంలో గోరువెచ్చని నీటిలో కలపాలి. బాగా కలిపి ఈ నీటి రాత్రి పడుకునే ముందు తాగాలి. అవసరం అనుకుంటే కొద్దిగా బెల్లం కలిపి తీసుకోవచ్చు.

# మధ్యాహ్న సూర్యుడికి శోభిత సవాల్

కర్లీ హెయిర్ తో గుండె గిల్లుతుంది శోభిత. ఈ అందమైన తెలుగమ్మాయి కీర్తి విశ్వవిఖ్యాతం అయింది. సైలెంటుగా ప్రతిభతో దూసుకుపోతోంది తెనాలమ్మాయ్. గూఢచారి, మేజర్, ది నైట్ మేనేజర్, మేడ్ ఇన్ హెవెన్.. ఇలా వరుసగా ప్రయోగాత్మక చిత్రాల్లో విషయం ఉన్న పాత్రలతో మెప్పించిన శోభిత తదుపరి హాలీవుడ్ సినిమా 'మంకీ మ్యాన్'లో కనిపించనుంది. ఈ చిత్రంలో స్లమ్ డాగ్ మిలియనీర్ ఫేం దేవ్ పటేల్ కథానాయకుడిగా నటించాడు. మూవీ త్వరలో విడుదలకు రానుంది. ఈ సందర్భంగా తన సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉన్న శోభిత మరోవైపు వరుస ఫోటోషూట్లను సోషల్ మీడియాల్లో షేర్ చేస్తోంది. తాజాగా శోభిత షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ యువతరం గుండెల్లో గిలిగింతలు పెడుతోంది. ఈ ఫోటోషూట్ కి ప్రత్యేకించి థీమ్ ఉంది. ఎంచుకున్న థీమ్ కి తగ్గట్టే శోభిత డార్క్ మోడ్ లో రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. మధ్యాహ్న సూర్యుడు కర్లీ హెయిర్ స్పైసీ లంచ్... అంటూ ట్యాగ్ ని జోడించి ఈ అందమైన ఫోటోషూట్ ని శోభిత షేర్ చేసింది. ఎంపిక చేసుకున్న థీమ్ ని బట్టి మధ్యాహ్నం వేళ సూర్యుని కాంతి చీకటి ప్రదేశంలో పడినప్పుడు అక్కడ చిత్రీకరించిన ఫోటోషూట్ ఇదని భావించాలి. డార్క్ థీమ్ ఒక వైపు సూర్యుని కాంతి మరోవైపు హైలైట్ గా కనిపిస్తున్నాయి ఈ ఫోటోషూట్ లో. అంతకుమించి శోభిత అందచందాలు మతులు చెడగొడుతున్నాయి. పింక్ టైట్ టాప్ ధరించిన శోభిత, ప్రయోగాత్మక బాటమ్ లైన్ తో మెరిపిస్తోంది. తన కర్లీ హెయిర్ స్టైల్ అంతే కవ్విస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. మధ్యాహ్న సూర్యుడికి శోభిత సవాల్ విసిరింది.. చాలా బావుంది.. అంటూ అభిమానులు పొగిడేస్తున్నారు. తాజా చిత్రం 'మంకీ మ్యాన్' గురించి శోభిత ఇలా చెప్పింది. "మంకీ మ్యాన్‌లో సీత అనే కాల్ గర్ల్‌గా నటించాను. వేశ్యలు అందంగా కనిపించే సంక్లిష్టమైన మనుషులు. అలాంటి పాత్రలో నటించగలనని నమ్మి దేవ్ అవకాశం కల్పించడం నిజంగా ఒక గౌరవం... ఏదైనా నాకు స్ఫూర్తినిస్తే లేదా కథకు నేను డ్రైవ్ చేయగలిగిన .. కొంత విలువ ఉంటే, నేను ఆ పాత్రతో కలిసి ఉండాలనుకుంటాను.." అని శోభిత నర్మగర్భంగా వ్యాఖ్యానించింది.



# పెళ్లి గురించి ప్రచారం అక్కర్లేదనుకున్నాం

నటి తాప్సీఇటీవలే వివాహబంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని సీక్రెట్‌గా ఉంచడంపై ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. అది పూర్తిగా వ్యక్తిగత వ్యవహారమన్నారు.

'నా వివాహానికి సంబంధించిన విషయాలను వెల్లడించి అందరిలో ఆసక్తి పెంచాలని అనుకోవడం లేదు. దాని గురించి అందరూ చర్చించుకోవడం నాకు ఇష్టం లేదు. అందుకే బయటకు చెప్పలేదు. ఇది నా అభిప్రాయం మాత్రమే. ఈ విషయంలో నా భర్తకు మరో అభిప్రాయం ఉండొచ్చు. అందుకే మేము దీని గురించి మీడియా, సోషల్ మీడియాలో చెప్పలేదు. పెళ్లి చేసుకున్న సంగతిని ఎప్పటికీ రహస్యంగా ఉంచాలనే ఉద్దేశం మాకు లేదు. నా సన్నిహితులు, కుటుంబసభ్యులు మొదటి నుంచి దీనిలో భాగమయ్యారు. వాళ్లకు అన్నీ తెలుసు. వాళ్ల అంగీకారంతోనే చేసుకున్నాం. పెళ్లి అనేది జీవితంలో ఒకేసారి జరుగుతుంది. దాన్ని ఆనందంగా చేసుకోవాలని నిర్ణయించుకున్నా. ఆర్భాటాలకు చోటివ్వకుండా కొందరి సమక్షంలో ఒక్కటయ్యాం. నా పెళ్లి ఫొటోలు, వీడియోలను కూడా పంచుకోవడానికి ప్రస్తుతం సిద్ధంగా లేను. భవిష్యత్తులో అందరికీ షేర్ చేయాలనుకుంటే అప్పుడు పోస్ట్ చేస్తాను' అని చెప్పారు. మార్చి 23న ఉదయ్‌పుర్‌లో తాప్సీ-మథియాస్ బో వివాహం జరిగింది. ఇటీవల వీరి పెళ్లి వీడియో లీకవ్వగా అది వైరల్‌గా మారింది



# ఆ రెండు పడితే సమంతకు ఇక తిరుగులేదంతే..!



రోజుకొక కొత్త హీరోయిన్ ఇండస్ట్రీకి అడుగుపెడుతున్న ఈ టైం లో సీనియర్ స్టార్ హీరోయిన్స్ కు కూడా డిమాండ్ బాగానే ఉంది. కోలీవుడ్ లో ఇప్పటికీ త్రిష, నయనతార తమ ఫాం కొనసాగిస్తుండగా తెలుగులో మాత్రం ఆ జోరు కాస్త తగ్గింది. అయితే అనుష్క, సమంత లాంటి హీరోయిన్స్ వరుస సినిమాలు చేస్తే పరిస్థితి మరోలా ఉండేది కానీ వారి పర్సనల్ రీజన్స్ వల్ల సినిమాలకు టైం తీసుకు ంటున్నారు. ముఖ్యంగా సమంత యశోద, శాకుంతలం తర్వాత విజయ్ దేవరకొండ ఖుషి కోసం చాలా టైం తీసుకుంది. మయోసైటిస్ వల్ల కొన్నాళ్లు రెస్ట్ తీసుకున్న సమంత రెండేళ్లు దాని వల్ల బాధపడి ఇప్పుడు మళ్లీ సెట్ రైట్ అయ్యింది. తను తిరిగి ఫాంలోకి వచ్చానని చెప్పేలా అమ్మడు వరుస ఫోటో షూట్స్ సోషల్ మీడియాలో స్పెషల్ డిస్కషన్స్ గా మారాయి. సమంత ప్రస్తుతం సిటాడెల్ వెబ్ సీరీస్ లో నటించింది. ఆ తర్వాత మరో సినిమాకు సైన్ చేయలేదు. కాకపోతే రెండు భారీ సినిమాల్లో సమంత నటించే ఛాన్స్ ఉందని టాక్. అందులో ఒకటి తెలుగు సినిమా కాగా మరొకటి తమిళ సినిమా అని టాక్. తెలుగులో అల్లు అర్జున్ అట్లీ కాంబో సినిమాలో సమంత హీరోయిన్ గా తీసుకోవాలని ప్లాన్ ఉందట. అల్లు అర్జున్ సమంత సన్నాఫ్ సత్యమూర్తి సినిమా చేశారు. ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. పుష్ప 1 లో కూడా సమంత ఉ అంటావా సాంగ్ తో ఒక ఊపు ఊపేసింది. సమంత తనకు లక్కీనే కాబట్టి అల్లు అర్జున్ నో చెప్పే ఛాన్స్ లేదు. అట్లీ డైరెక్షన్ లో పాన్ ఇండియా రేంజ్ లో తెరకెక్కనున్న ఈ సినిమా లో నటించే హీరోయిన్ ఎవరన్నది ఫైనల్ కావాల్సి ఉంది. మరోపక్క సమంత దళపతి విజయ్ నెక్స్ట్ సినిమాలో కూడా నటించే ఛాన్స్ ఉందని టాక్. ప్రస్తుతం వెంకట్ ప్రభు డైరెక్షన్ లో జి.ఓ.ఎ.టి సినిమా చేస్తున్న విజయ్ ఆ తర్వాత హెచ్.వినోద్ డైరెక్షన్ లో సినిమా ఫిక్స్ చేసుకున్నాడు. ఈ సినిమాలో సమంతని హీరోయిన్ గా ఎంపిక చేశారని కోలీవుడ్ మీడియా టాక్. ఆల్రెడీ సమంత విజయ్ తో కూడా అంతకుముందు నటించి మెప్పించింది. రెండేళ్ల గ్యాప్ తో రీ ఎంట్రీ ఇస్తున్న సమంత తెలుగులో అల్లు అర్జున్, తమిళంలో విజయ్ సినిమాలు చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. ఈ రెండు సినిమాలు పడితే సమంత మళ్లీ తిరిగి కెరీర్ స్ట్రాంగ్ చేసుకునే ఛాన్స్ ఉంటుంది. సో ఈ రెండు సినిమాలు పడితే మాత్రం సమంతకు తిరుగు ఉండదని చెప్పొచ్చు.

# త్వరలోనే సలార్-2




ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్-1: సీజ్ ఫైర్' గతేడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల వర్షం కురిపించింది. దేవాగా ప్రభాస్, వరద రాజమన్నార్‌గా పృథ్వీరాజ్ సుకుమారన్ ఆకట్టుకున్నారు. దీని రెండో భాగం ఎప్పుడొస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ విషయంపై నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ అప్‌డేట్ ఇచ్చారు. మరికొన్ని రోజుల్లో దీని షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రశాంత్ నీల్ చాలా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నారు. 'సలార్2' కచ్చితంగా 2025లో విడుదలవుతుంది. తేదీ మాత్రం దర్శకనిర్మాతల నిర్ణయంపై ఆధారపడి ఉంది. దీనికి సంబంధించిన కొన్ని సీక్వెన్స్‌లను పూర్తి చేయడానికి నేను 'ఎల్2: ఎంపురాన్' నుంచి కొన్ని రోజులు బ్రేక్ తీసుకోవాలి' అని చెప్పారు. ఇటీవల నటుడు బాబీసింహా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సలార్ పార్ట్2 కథ సిద్ధంగా ఉందని.. ఏప్రిల్‌లో చిత్రీకరణను ప్రారంభించాలని భావిస్తున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. దీంతో త్వరలోనే ఈ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్తుందని అభిమానులు భావిస్తున్నారు. పార్ట్ 2ను 'శౌర్యాంగ పర్వం' పేరుతో తెరకెక్కించనున్నారు. ఎన్నో ప్రశ్నలతో మొదటి భాగాన్ని ముగించిన ప్రశాంత్ నీల్.. రెండో పార్ట్‌లో వాటికి ఎలాంటి సమాధానాలు చెప్పనున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ'లో నటిస్తున్నారు. దీని చిత్రీకరణ తుది భాగానికి చేరుకుంది. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం వేసవి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీంతోపాటు మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' లోనూ ప్రభాస్ నటిస్తున్నారు. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది.